ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 192 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 19 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



# తీరొక్క పూలతో బతుకమ్మలు

## తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను ఆడపడుచులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి.. సంప్రదాయ పాటలు, కోలాటాలతో సందడి చేశారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. రామరామ ఉయ్యాలో.. రామణేసి రామ ఉయ్యాలో..' అంటూ మహిళలు గొంతెత్తి పాటలు పాడారు. చప్పట్లు కొడుతూ కోలాటాలు ఆడారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ చిన్నారులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా సంప్రదాయ వంటకాలను తీసుకొచ్చిన మహిళలు పరస్పరం పంచుకున్నారు. బతుకమ్మ వేడుకలు మహిళల మధ్య ఆత్మీయత, ఐక్యతను చాటిచెప్పాయి. భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య పూల పండుగను జరుపుకొని సద్దుల బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు.








# మధ్యప్రదేశ్‌లో శరన్నవరాత్రి వేళ ఘోర ప్రమాదం

## భక్తులపైకి దూసుకెళ్లిన ట్రక్కు13 మంది దుర్మరణం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

మధ్యప్రదేశ్‌లో శరన్నవరాత్రి వేళ ఘోర ప్రమాదం జరిగింది. గ్వాలియ ర్లోని 400 ఏండ్లనాటి ప్రసిద్ధ శీత్లామాత ఆలయం వద్ద అదుపుతప్పిన ఓ ట్రక్కు భక్తులపైకి దూసుకెళ్లింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ప్రమాదంలో 13 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 39 మంది గాయపడ్డారు. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శీత్లామాతను దర్శించుకోవడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో భారీ వాహనాల రాకపోకలపై అధికారులు నిషేధం విధించారు. అయితే శనివారం రాత్రి 1.30 (ఆదివారం తెల్లవారుజామున) గంటల సమయంలో చినోర్ వైపు నుంచి వరి ధాన్యం లోడుతో వస్తున్న ట్రక్కును ట్రక్కును పోలీస్ చెక్‌పోస్టు వద్ద ఉన్న సిబ్బంది ..మిగతా 2లో

### బతుకమ్మ, దసరా పండగల వేళ

# ఆర్టీసీ బాదుడు

## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్





**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

బతుకమ్మ, దసరా పండగల వేళ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పండగకు సొంతూళ్లకు వెళ్లేవారి ఉత్సాహాన్ని ఈ ఛార్జీల పెంపు దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు. ఛార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.సాధారణ సర్వీసులను తగ్గించి, వాటినే పండగ స్పెషల్ బస్సులుగా చూపిస్తూ అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సాధారణ టికెట్ ధర రూ. 230 ఉండగా, ఇప్పుడు రూ. 400 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ. 220 ఉన్న టికెట్‌ను రూ. 290కి పైగా పెంచారని తెలిపారు. ఇదేనా మీ ప్రజా పాలన అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అయితే, ఈ ఛార్జీల పెంపు కేవలం పండగ రద్దీ కోసం నడుపుతున్న ఏడు వేల ప్రత్యేక బస్సులకు మాత్రమే వర్తిస్తుందని టీజీఎస్ఆర్టీసీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథంగానే ఉన్నాయని తెలిపాయి. పండగ సమయంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చిన తర్వాత బస్సులు ఖాళీగా తిరిగి రావడం వల్ల అయ్యే నిర్వహణ ఖర్చులను భర్తీ చేసేందుకు ఈ 50 శాతం సర్చార్జి విధిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు.2003లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో ఎంఎస్ నెం. 16) ప్రకారమే ఈ సర్చార్జిని వసూలు చేస్తున్నామని, ఇది కొత్త విధానం కాదని టీజీఎస్ఆర్టీసీ చెబుతోంది. అయినప్పటికీ, పండగ వేళ ఛార్జీల పెంపు సరైంది కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తుండటంతో ఈ అంశంపై రాజకీయంగా చర్చ మొదలైంది.

### హైదరాబాద్ రియల్ ఎస్టేట్

# మందగమనం

## తగ్గిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు!

- హైదరాబాద్‌లో మందగించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు
- గతేడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో 15 శాతం తగ్గుదల
- పడిపోయిన బడ్జెట్, మధ్యశ్రేణి గృహాల అమ్మకాలు
- కోటి రూపాయల పైబడిన ఇళ్లకే కొనసాగుతున్న ఆదరణ
- మొత్తం లావాదేవీల విలువను నిలబెడుతున్న ప్రీమియం సెగ్మెంట్

2లో..



### నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల

# జీతాల్లో కోత

## ప్రభుత్వంపై కవిత ఫైర్

- జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్
- కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణ
- సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ..మిగతా 2లో



# రష్యాపైకి ఉక్రెయిన్ డ్రోన్ల దాడి

మంటల్లో ఇంధన టెర్మినల్,
ఒకేసారి 1000 కి పైగా
డ్రోన్లతో దాడి



# జిల్లాలో రైస్ మిల్లర్ల మాయజాలం...

**కాసులు కురిసిస్తున్న సీఎంఆర్ దందా..**

**రూపాయి పెట్టుబడి లేకుండా కోట్ల విలువైన బియ్యం పక్కదారి**

**అక్రమాలకు పాల్పడుతున్న రైస్‌మిల్లర్లకే మళ్లీ ధాన్యం కేటాయింపులు**

**పలు రైస్ మిల్లులు షార్టేజ్ ధాన్యం రావడంతో అధికారులకు సెటిల్ మెంట్ చేసినట్లు సమాచారం**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం):**



రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన వడ్లను మిల్లుల ద్వారా బియ్యంగా మార్చి వాటిని పేదలకు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన సీఎంఆర్ ప్రక్రియను కొందరు రైస్ మిల్లర్లు అక్రమ సంపాదనకు మార్గంగా మార్చుకుంటున్నారు. రూపాయి కూడా పెట్టుబడి లేకుండా మిల్లులకు వచ్చిన వడ్లతో పాటు ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ కోట్లు దండుకుంటున్నారు. ఇటీవల గద్వాల జిల్లాలో పలు రైస్‌మిల్లుల్లో అధికారుల తనిఖీల్లో వెల్లడైన లెక్కలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**కాసులు కురిపిస్తున్న వ్యాపారం...**

రూపాయి పెట్టుబడి లేకుండా ప్రభుత్వమే ధాన్యం ఇవ్వడం మర ఆడించిన తర్వాత 67 శాతం బియ్యం మాత్రమే తిరిగి ఇవ్వాలని నిబంధనలు ఉండడంతో మిల్లు యజమానులకు బియ్యం వ్యాపారం కాసులు కురిపిస్తుంది. గద్వాల జిల్లాలో 60 వరకు మాత్రమే మిల్లులు ఉండేవి. ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు మర ఆడించి ఇవ్వడానికి ఉచితంగా ఇస్తుండడంతో ఎలాంటి పెట్టుబడి లేని వ్యాపారంగా మారింది. దీంతో కొత్త మిల్లులు పుట్టగొడుగులుగా పుట్టుకొచ్చాయి. పైసా పెట్టుబడి లేకుండా ప్రభుత్వ ధాన్యం ఇస్తుండడంతో మిల్లుల యజమానులు సిఎంఆర్ ధాన్యాన్ని తమ వ్యాపార పెట్టుబడులుగా మార్చుకుంటున్నారు. ఈ సీజన్లో ఇచ్చిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వానికి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సదరు ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు విక్రయించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

**అధికారులు.. మిల్లర్ల 'సిండికేట్'**

ఈ దందా ఏళ్ల తరబడి అడ్డూఅదుపు లేకుండా సాగడానికి పౌరసరఫరాల శాఖలోని కొందరు ఉన్నతాధికారులు, కిందిస్థాయి ఇన్ స్పెక్టర్లు, డిపో మేనేజర్ల తోడ్పాటే కారణమనే ఆరోపణలున్నాయి. ప్రతి నెలా మిల్లుల్లో ధాన్యం నిల్వలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటుపడి ఖాళీ గోదాముల్లో కూడా నిల్వ ఉన్నట్లు కాగితాలపై రికార్డు రాస్తున్నారు. ఒక్కో లారీ రీ-సైక్లింగ్ బియ్యాన్ని ఎఫ్ సి ఐ ,సివిల్ సప్లైస్ గోదాముల్లో అన్-లోడ్ చేయించడానికి .10,000 నుంచి .15,000 లంచాల చేతులు మారుతున్నట్లు సమాచారం. సిండికేట్ పుణ్యమా అని ప్రజాధనం లూటీ చేస్తూ పేదలకు తిరిగి రేషన్ బియ్యమే దక్కుతున్నాయనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**ఆ రైస్ మిల్లులో 50వేల బస్తాలు మాయం**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పలు రైస్ మిల్లులో సీఎంఆర్ కోసం ఇచ్చిన వడ్లు మాయమయ్యాయి. ఆఫీసర్లు తనిఖీలు చేయగా ఈ విషయం బయటపడింది. వీటి విలువ దాదాపు రూ.6 కోట్లు ఉంటుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.. గద్వాల పట్టణ పరిధిలోని బీరెల్లి రోడ్డులో ఒక రైస్ మిల్లు నుంచి అధికారులు కేటాయించిన వడ్లను పక్కదారి పట్టించారనే సమాచారంతో ఈ నెల 17న మిల్లుపై హైదరాబాద్ చెందిన టాస్క్ ఫోర్స్ ఆఫీసర్లు ,ఎఫ్ సీఐ అధికారులు తనిఖీలు చేయగా సుమారు 50వేల బస్తాలు పక్కదారి పట్టినట్లు సమావారం. వీటి విలువ సుమారు రూ.6 కోట్ల వరకు ఉంటుందని సమాచారం.

**ఇప్పటికే పలు మిల్లుల్లో తేడా**

జిల్లాలోని సుమారు 10 రైస్ మిల్లుల్లో ఇప్పటికే ధాన్యంలో భారీగా తేడాలు ఉన్నట్లు సివిల్ సప్లయ్ అధికారులు గుర్తించారు. గద్వాల పట్టణ శివారులోని రెండు రైస్ మిల్లులో కోట్ల రూపాయల విలువైన ధాన్యం లోటును గుర్తించారు.

**బస్తాకు 25 పైసల చొప్పున వసూలు?**

జిల్లాలోని 60కి పైగా మిల్లుల్లో మిగిలి ఉన్న ధాన్యం నిల్వలకు సంబంధించి ఒక్కో బస్తాకు 25 పైసల చొప్పున వసూలు చేసేందుకు బీరోల్లి రోడ్డులోని ఓ మిల్లు యజమాని మధ్యవర్తిత్వం నడిపినట్లు తెలుస్తుంది . ఈ వ్యవహారంలో పలువురు మిల్లుల యజమానులు కలిసి చక్రం తిప్పినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. అధికారుల తనిఖీల సమయంలో సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ఈ వ్యవహారం సాగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ నుండి వచ్చిన ఇద్దరు ఎఫ్ సీఐ అధికారులకు భారీగా ముడుపులు ఇచ్చేందుకు తెలుస్తుంది. మధ్యవర్తిత్వం నడుపుతున్నట్లు సమాచారం.

**లాడ్జిలో మంతనాలు?**

తనిఖీల సందర్భంగా సదరు మిల్లుపై చర్యలు తీసుకోకుండా జిల్లా కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఒక లాడ్జిలో అధికారులతో మంతనాలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజిలెన్స్, ఎఫ్సీఐ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మిల్లుల తనిఖీలకు వచ్చిన ప్రతిసారీ ఓ షాడో మిల్లు యజమాని మధ్యవర్తిగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**సమగ్ర విచారణ జరిపించాలి**

"ప్రభుత్వానికి మంచి పేరు రాకుండా కొందరు అధికారులు సిండికేట్గా మారి ఈ దందాను నడుపుతున్నారు. పౌరసరఫరాల శాఖను వెంటనే ప్రక్షాళన చేసి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ లేదా 'సిట్' విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లులను సీజ్ చేసి వారి ఆస్తులను చేయాలి." అని మేధావులు కోరుతున్నారు.



## కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నివాసంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు**

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ మాజీ జూపల్లి సత్యనారాయణ నివాసంలో ఆయన కుమార్తె కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగ సందడిని నింపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మందగమనం

**హైదరాబాద్, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ జోరుకు సెప్టెంబర్ నెలలో కాస్త బ్రేకులు పడ్డాయి. గృహాలకు సంబంధించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల సంఖ్యలో గత ఏడాదితో పోలిస్తే గణనీయమైన తగ్గుదల నమోదైంది. అయితే, కోటి రూపాయలకు పైబడిన ప్రీమియం ఇళ్ల సెగ్మెంట్ మాత్రం స్థిరమైన డిమాండ్‌తో మార్కెట్‌కు కొంత ఊరటనిచ్చింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ల శాఖ డేటాను విశ్లేషించి ఈ వివరాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2026 సెప్టెంబర్‌లో హైదరాబాద్ (హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు కలిపి) పరిధిలో 5,620 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గతేడాది ఇదే నెలలో నమోదైన 6,612 రిజిస్ట్రేషన్లతో పోలిస్తే ఇది 15 శాతం తక్కువ. అదేవిధంగా, లావాదేవీల విలువ కూడా 7 శాతం తగ్గి, రూ.4,804 కోట్ల నుంచి రూ.4,487 కోట్లకు చేరింది. ఆగస్టు 2026 నెలతో పోల్చినా కూడా రిజిస్ట్రేషన్లలో 5 శాతం క్షీణత కనిపించింది. ఈ తగ్గుదల ప్రధానంగా బడ్జెట్, మధ్యశ్రేణి గృహాల విభాగంలో ఎక్కువగా కనిపించింది. 50 లక్షల లోపు విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏకంగా 20 శాతం పడిపోగా, రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ఉన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు 6 శాతం తగ్గాయి. అయితే, దీనికి పూర్తి భిన్నంగా ప్రీమియం సెగ్మెంట్ నిలకడగా రాణించింది. కోటి రూపాయలకు పైబడిన విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు 12 శాతం తగ్గినా, వాటి లావాదేవీల విలువలో క్షీణత కేవలం 2 శాతంగానే ఉండటం గమనార్హం. మొత్తం లావాదేవీల విలువలో ఈ సెగ్మెంట్ వాటా గతేడాది 54 శాతం ఉండగా, ఈసారి అది 56 శాతానికి పెరిగింది. ఇది మార్కెట్‌లో అధిక విలువ గల గృహాలకు డిమాండ్ బలంగా ఉందని సూచిస్తోంది.

**మొత్తం మీద నిలకడగానే...**

సెప్టెంబర్ నెలలో అమ్మకాలు మందగించినప్పటికీ, 2026 క్యాలెండర్ సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల (జనవరి-సెప్టెంబర్) గణాంకాలను పరిశీలిస్తే మార్కెట్ నిలకడగానే ఉంది. ఈ తొమ్మిది నెలల్లో మొత్తం 55,715 యూనిట్లు రిజిస్టర్ కాగా, లావాదేవీల విలువ గతేడాది కంటే 4 శాతం పెరిగి రూ.39,910 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది ఆరంభంలో ప్రభుత్వం గైడెన్స్ విలువల సవరణ తర్వాత నెలవారీ రిజిస్ట్రేషన్లలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నైట్ ఫ్రాంక్ ఇండియా ప్రతినిధి శిశిర్ బైజాల్ మాట్లాడుతూ, "మొత్తం రిజిస్ట్రేషన్ల సంఖ్యలో తగ్గుదల ఉన్నప్పటికీ, అధిక ధర కలిగిన ఇళ్ల అమ్మకాల వాటా పెరగడం వల్ల మొత్తం లావాదేవీల విలువ స్థిరంగా ఉంది. ఇది ప్రీమియం గృహాలకు కొనుగోలుదారుల నుంచి డిమాండ్ కొనసాగుతోందని స్పష్టం చేస్తోంది" అని వివరించారు.

## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాల్లో కోత

**మొదటి పేజీ తరువాయి...**

అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్‌ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్‌ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్‌ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఎన్హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్‌ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

## మధ్యప్రదేశ్‌లో శరన్నవరాత్రి వేళ ఘోర ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

ఆపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అదుపుతప్పిన లారీ పోలీస్ బారికేడ్లు, స్టాపర్లను ఛేదించుకుని ఆలయం వైపు దూసుకొచ్చింది. ఆలయ ప్రధాన ద్వారం, గోడను ఢీకొట్టింది. అప్పటికీ ఆగకుండా అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచిఉన్న భక్తులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో భక్తులు ట్రక్కు కింద పడి ప్రాణాలు కోల్పోయారు. విధుల్లో ఉన్న ఇద్దరు పోలీసులకూ తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఆరుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని గ్వాలియర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ధర్మ్‌వీర్ సింగ్ చెప్పారు. నవరాత్రుల సందర్భంగా ఆ మార్గంలో బారికేడ్లు, పోలీసు చెక్‌పోస్టు, స్టాపర్లు ఉన్నప్పటికీ ట్రక్కు ఎలా లోపలికి వచ్చిందనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## రష్యాపైకి ఉక్రెయిన్ డ్రోన్ల దాడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

రష్యాపై ఉక్రెయిన్ భారీస్థాయిలో విరుచుకుపడింది. ఏకకాలంలో వెయ్యికిపైగా డ్రోన్లను ప్రయోగించింది. ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద వైమానిక దాడుల్లో ఇది ఒకటి. ఈ డ్రోన్ల దాడిలో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఓ ఇంధన టెర్మినల్ మంటల్లో చిక్కుకుపోయింది. రష్యా చమురు మౌలిక సదుపాయాలను కీవ్ లక్ష్యంగా చేసుకోవడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శిస్తున్న తరుణంలోనే తాజా దాడులు జరగడం గమనార్హం. ఉక్రెయిన్ దాడుల్లో ఒకరు మృతి చెందగా.. మరో ఐదుగురు గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. పీటర్స్‌బర్గ్ ఆయిల్ టెర్మినల్‌తోపాటు రూచి ఆయిల్ డిపోలో మంటలు చెలరేగాయని చెప్పారు. ఓజోన్ లాజిస్టిక్స్ కేంద్రం, వీకే డేటా సెంటర్‌పైనా దాడులు జరిగాయన్నారు. మొత్తం 1,015 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్‌లోని జపోరిజియాపై రష్యా జరిపిన దాడుల్లో ఒక మహిళ ప్రాణాలు కోల్పోగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ట్రంప్ 'ఇంధన కాల్పుల విరమణ' ప్రకటించిన వారం రోజుల్లోనే తమ ఇంధన, చమురు, గ్యాస్ సదుపాయాలపై రష్యా 76 సార్లు దాడులకు తెగబడిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. విద్యుత్ బ్లాక్‌అవుట్ సృష్టించేందుకు మాస్కో యత్నిస్తోందని 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. ఆంక్షల సడలింపులు, ఒప్పందాలకు అనుగుణంగా రష్యా ఎటువంటి సానుకూల చర్యలు తీసుకోవడం లేదనే వాస్తవాన్ని అమెరికా గుర్తించాలన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఘనంగా శ్రీ దుర్గాష్టమి వేడుకలు





**బండ్లగూడ, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

కిస్మత్ పూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో శ్రీ దుర్గాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో అధికారులు, ఉద్యోగులు నిర్వహించారు. సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ దుర్గాష్టమి వేడుకల్లో రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏ డి ఈ సత్యనారాయణ, విద్యుత్ ఉద్యోగ 1104 సంఘం నేత ఎం భాస్కర్ రెడ్డి, యూనియన్ ప్రతినిధులు నరేందర్, విజయ్, ఉద్యోగులు సత్యనారాయణ, ఇబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్, తేజ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

ప్రజా భవన్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహిళ కమిషన్ సభ్యురాలు ఏ సదాలక్ష్మి, పిసిసి ప్రధాన కార్యదర్శి సంధ్యారెడ్డి, మహిళా నాయకురాలు రమ్యా రావు, ఇందిరా శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# మెహదీపట్నం విద్యుత్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రాజేంద్రనగర్,అక్టోబర్18(ప్రభాత ఉదయం)**

మెహదీపట్నంలోని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.డివిజనల్ ఇంజనీర్ టి. సుధీర్,జూనియర్ అకౌంట్స్ అధికారులు మల్లేష్,శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కార్యాలయ మహిళా ఉద్యోగులు అంజన, స్వప్న,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పండుగ



సంబరాలను జరుపుకున్నారు.సంప్రదాయ పండుగను కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య



నిర్వహించారు.ఈ వేడుకలు కార్యాలయంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

**గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జి యతిపతి శ్రీధర్**

**బుద్వేల్, అక్టోబరు 18 (ప్రభాత ఉదయం) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు బీజేపీ గోల్కొండ - గోషామహల్ జిల్లా ఇంచార్జ్, రాజేంద్రనగర్ వాస్తవ్యులు యతిపతి శ్రీధర్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని అమ్మవారికి పూజలు చేశారు. నియోజకవర్గ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాలలో ఆయన పాల్గొని ఏర్పాట్లు చూశారు. ఈ విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాలలో విజయాలను నింపాలని కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, వివిధ శాఖల అధికారులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజేంద్రనగర్ డివిజన్ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు

**తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య**

**బుద్వేల్, అక్టోబరు 18 (ప్రభాత ఉదయం) :**



రాజేంద్రనగర్ డివిజన్ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మహిళా సోదరీమణులకు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, గగన్ పహాడ్ నివాసి ఎర్రోళ్ల యాదయ్య బతుకమ్మ ఉత్సవాలు, దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, కరువు కాటకాలనుంచి ప్రజలను తప్పించాలని అమ్మవారికి మొక్కుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేసుకున్నారు. తిరిగి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కావాలని, అందుకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని పూజలు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కొందరికి లాభం చేకూర్చే విధంగా కాకుండా, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆర్థిక అభివృద్ధి చెందాలని, అన్ని రంగాలు విలసిల్లాలని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. రాజేంద్రనగర్ డివిజన్ లోని వివిధ బస్తీల్లో జరిగిన బతుకమ్మ వేడుకలలో, గగన్ పహాడ్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎర్రోళ్ల యాదయ్య పాల్గొని పూజలు చేశారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో జరిగిన ఆయుధ పూజలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## సెక్యూరిటీ యూనియన్ ఆధ్వర్యంలో ఆయుధపూజ

**బుద్వేల్, అక్టోబరు 18 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ లోని పి జె టీ ఏ యూ సెక్యూరిటీ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయుధ పూజాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమం నాన్ టీచింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్,నజీర్, సెక్యూరిటీ ఆఫీసర్ సూర్యనారాయణ,సెక్యూరిటీ సంఘం ప్రెసిడెంట్ దుబ్బ సన్నీ,రామచందర్,వై నరసింహ, ఎం.బాలయ్య, ఎం. హరికృష్ణ,ఏ.దశరథ్, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బృందావన్ కాలనీ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## మైలార్‌దేవ్‌పల్లి బృందావన్ కాలనీలో రూ. 23.20 లక్షలతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, అక్టోబరు 18 (ప్రభాత ఉదయం) :**

అత్తాపూర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో నూతనంగా చేపట్టనున్న 450 ఎంఎం పైప్‌లైన్ నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రాంతంలో తాగునీటి సరఫరా మరియు డ్రైనేజీ సమస్యల మెరుగుదల కోసం వాటర్ బోర్డు ఆధ్వర్యంలో రూ. 23.20 లక్షల అంచనా వ్యయంతో ఈ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీరాం హరన్ ప్రాంతంలో ఆదివారం రాత్రి కన్నుల పండుగగా జరిగిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలు.

రాజేంద్రనగర్, ప్రభాత ఉదయం





## ఆట,పాటలతో ఘనంగా సద్దుల బతుకమ్మ

**రాజేంద్రనగర్ , అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో రంగు రంగుల పూలతో మహిళలు, యువతులు ఎంతో ఇష్టంగా పేర్చిన బతుకమ్మలు కనువిందు చేశాయి. తెలంగాణ సంస్కృతికి అందం పట్టేలా సిద్ధమైన మహిళా లోకం సద్దుల బతుక్క వేడుకలు వైభవంగా నిర్వహించారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బస్తీలు, కాలనీలు తీరొక్క పూవ్వులతో ఏర్పాటు చేసిన బతుక్కమ్మలు కన్నుల పండుగను చేశాయి. మార్కండేయనగర్, బాబురెడ్డినగర్, కాటేదాన్, లక్ష్మీగూడ, మైలార్ దేవ్ పల్లి, పద్మశాలిపురం, సాయి కాలనీ, గగన్ పహాడ్, శివరాంపల్లి, ప్రశాంత్ కాలనీ, భవానీ కాలనీ, ప్రేమావతిపేట్ , రాజేంద్రనగర్, బుద్వేల్, టీచర్స్ కాలనీ, ఉప్పర్పల్లి, హైదర్ గూడ, లక్ష్మీనగర్ కాలనీ, అత్తాపూర్, రాంబాగ్ తదితర ప్రాంతాలు అందమైన బతుకమ్మల చూట్టు మహిళలు, యువతులు బతుకమ్మ... బతుకమ్మ ఉయాలో... తీరొక్క పూవేసి ఉయాలో తదితర పాటలు, ఆటలతో సందడిగా మారాయి.



బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి, సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల తదితరులు.

రాజేంద్రనగర్, ప్రభాత ఉదయం

## రాజేంద్రనగర్ జోన్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్, అక్టోబరు 18 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లు , డివిజన్ల పరిధిలో నివాసముంటున్న ప్రజలకు జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియ చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్ల లో ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని పూజలు చేశారు



## మార్కండేయ నగర్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నేత పి కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

మార్కండేయ నగర్ శ్రీ భూ లక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహికంగా ఆడుతున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్, కాటేదాన్ డివిజన్ అపార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## దాండియా ఆడుతున్న తన్వి

దసరా పండుగ అంటే బతుకమ్మలు గుర్తుకు వస్తాయి. బతుకమ్మ అంటే బతుకును ఇచ్చే అమ్మ అని అర్థం. అందుకే బతుకమ్మ పండుగ అంటే మహిళల పండుగ.... యువతుల పండుగ... చిన్నారుల పండుగ. బతుకమ్మ పండుగ సందర్భంగా పూలను కోసుకొచ్చి బతుకమ్మలను పేర్చి ఆడి పాడటం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే దిలీప్, తేజస్వి ల గారాల పట్టి తన్వి బతుకమ్మ ను పేర్చి దాండియా తో నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.

బుద్వేల్, ప్రభాత ఉదయం.



బాబుల్ రెడ్డి నగర్ లో జరిగిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి, కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

## రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్లలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**బుద్వేల్, అక్టోబరు 18 (ప్రభాత ఉదయం) :**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ బొడ్రాయి వద్ద శ్రీ నవదుర్గ ఉత్సవ సమితి వారు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద లక్ష్మి ప్రసన్న ప్రత్యేక కుంకుమార్చన చేసిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి మండపాల వద్ద ఏర్పాటు చేసిన జాగారం కార్యక్రమంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లికాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గామాతను కోరుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని మన డివిజన్‌కు ఆహ్వానించి, అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ఎంతో సంతోషకరమన్నారు.





రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హర క్షేత్రం) లో దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు

# మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనం.. గౌస్ ఆలం

## పండుగల్లో సతీ సమేతంగా పాల్గొంటూ ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్18 (ప్రభాత ఉదయం):**

'ఈశ్వర్ అల్లా తేరే నామ్' అనగానే జాతిపిత మహాత్మా గాంధీ గుర్తుకు వస్తారు. మతాలకతీతంగా మానవత్వానికి పెద్దపీట వేయాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడాలని ఆయన చాటిచెప్పారు. అయితే, ఆ ఆశయాలను మాటల్లో చెప్పడం వేరు.. ఆచరణలో చూపించడం వేరు. మత సామరస్యం గురించి మాట్లాడేవారు ఎంతోమంది ఉన్నా, దాన్ని తమ ప్రవర్తన ద్వారా చాటిచెప్పేవారు అరుదు. ఈ కోవలోకే వస్తారు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం.'హిందూ ముస్లిం భాయ్ భాయ్' అనే నినాదం దశాబ్దాలుగా వినిపిస్తున్నప్పటికీ, దేశంలోని కొన్ని ప్రాంతాల్లో మత ఘర్షణలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పరస్పర గౌరవం, సోదరభావం, సామాజిక ఐక్యతను పెంపొందించడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రజలకు భద్రత కల్పించే బాధ్యతలో ఉన్న అధికారులు తమ ప్రవర్తన ద్వారా సమాజానికి స్ఫూర్తినివ్వగలరు. గౌస్ ఆలం తన వ్యవహారశైలితో ఇదే విషయాన్ని చాటిచెబుతున్నారు.ఏడాది క్రితం కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆయన వివిధ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. శ్రీరామనవమి, వినాయక చవితి, దేవీ నవరాత్రులు, బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటూ స్థానిక సంప్రదాయాల పట్ల తన గౌరవాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సతీమణితో కలిసి ఉత్సవాలకు హాజరవుతూ ప్రజలతో మమేకమవుతున్నారు.దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన కోలాటం కార్యక్రమంలో గౌస్





ఆలం తన సతీమణితో కలిసి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కూడా తన సతీమణితో కలిసి వేడుకలకు హాజరయ్యారు. అధికారులిద్దరూ కోలాటం ఆడుతూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బొట్టు పెట్టుకోవడం, హారతి ఇవ్వడం వంటి సంప్రదాయ కార్యక్రమాల్లోనూ భాగస్వాములై స్థానిక ఆచారాల పట్ల గౌరవాన్ని చాటుకున్నారు.ఈ దృశ్యాలు ఒక పండుగలో అధికారులు పాల్గొన్న సందర్భానికి మాత్రమే పరిమితం కావు. ఇతరుల విశ్వాసాలను గౌరవించడం, వారి ఆనందంలో భాగస్వాములు కావడం ద్వారా సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించవచ్చనే సందేశాన్ని అందిస్తున్నాయి. మతం ఏదైనా, పండుగ ఏదైనా పరస్పర గౌరవంతో మెలగాలన్న స్ఫూర్తిని ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో నింపుతాయి.పోలీసుల ప్రధాన బాధ్యత శాంతిభద్రతలను కాపాడటమే అయినప్పటికీ, ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వారితో మమేకం కావడం కూడా సామాజిక ఐక్యతకు దోహదపడుతుంది. పండుగలు ప్రజలను దగ్గర చేసే సందర్భాలు. వాటిలో అధికారులు భాగస్వాములు కావడం ప్రజలకు భరోసానివ్వడంతోపాటు, పరస్పర విశ్వాసాన్ని బలోపేతం చేస్తుంది.నిజమైన మత సామరస్యం అంటే సొంత మతాన్ని గౌరవించడంతోపాటు ఇతరుల విశ్వాసాలను కూడా ఆదరించడం. ఒకరి పండుగలో మరొకరు ఆనందాన్ని పంచుకోవడం, కులమతాలకు అతీతంగా సోదరభావంతో మెలగడం దాని అసలైన స్ఫూర్తి. మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇలాంటి విలువలు సమాజంలో బలపడినప్పుడే శాంతి, ఐక్యత పరిఢవిల్లుతాయి.మత సామరస్యాన్ని మాటల్లోనే కాకుండా చేతల్లోనూ చూపిస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. విభిన్న మతాల ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించే ఇలాంటి ప్రయత్నాలు అభినందనీయం. మానవత్వం, పరస్పర గౌరవం, ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ సమాజానికి స్ఫూర్తినిస్తున్న ఆయనకు సెల్యూట్ చేయాల్సిందే.



# సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన తోకల శ్రీనివాస్ రెడ్డి

## అమ్మవారి ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న బీజేపీ నేత

**రాజేంద్రనగర్,అక్టోబర్18(ప్రభాత ఉదయం)**



శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు,సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీ,కాటేదాన్ టీఎన్జీఓఎస్ ఆర్‌జీకే ప్రాంతంతో పాటు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.సద్దుల బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్,రావుల భాస్కర్,శ్రీకాంత్ రెడ్డి,నర్సిరెడ్డి రమేష్ రెడ్డి,శంకర్ రెడ్డి,అడికె శివ,అంజమ్మ,రాజేష్,రవి,నిఖిల్,కార్తీక్‌తో పాటు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాశక్తి ఆలయంలో బండి సంజయ్‌తో కలిసి పొన్నం పూజలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్18(ప్రభాత ఉదయం):**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంతో పాటు నగునూరులోని దుర్గా భవాని దేవాలయాన్ని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశక్తి ఆలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లను



దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. రైతులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి అవరోధాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని అమ్మవారి ఆశీస్సులు కోరారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని పేర్కొన్నారు

# బుద్వేల్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## పురాతన రహదారి పునరుద్ధరణతో ఆలయ స్థలానికి ఇబ్బంది కలగకుండా చూడాలి: కమిటీ సభ్యుల వినతి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు తాళ్ళపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

**ఆలయ అభివృద్ధికి సహకరిస్తా**

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,భవిష్యత్తులో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కార్తీక్ రెడ్డి చర్చించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం



అందిస్తానని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**పురాతన రహదారి పనులతో ఆలయ స్థలంపై ఆందోళన**

బుద్వేల్ నుంచి రాజేంద్రనగర్ వరకు ఉన్న పురాతన రహదారి పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆలయ స్థలం అంశం తెరపైకి వచ్చింది.రహదారి పనులు ఆలయ ప్రాంగణం మీదుగా జరిగితే దేవాలయానికి సంబంధించిన స్థలం కోల్పోవాల్సి



వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆలయానికి నష్టం కలగకుండా చూడటంతో పాటు,వర్సిటీ అధికారులతో మాట్లాడి దేవాలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తా**

కమిటీ సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన కార్తీక్ రెడ్డి. సంబంధిత వర్సిటీ అధికారులతో చర్చించి ఆలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కూకట్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు.ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు దంపతులు, యామిని పాల్గొని బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములయ్యారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పండుగ వాతావరణం ప్రతిబింబించింది.సాంప్రదాయ పాటలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.



# సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా

## జనసేన నాయకులు మమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం ఏ వి బి పురంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణంలో భవన నిర్మాణ కార్మికులకు సుమారు 300 మందికి లేబర్ కార్డులు, ఈ - శ్రమ్ కార్డులు జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు ఆలయ ప్రాంగణంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులకు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ద్రుష్టి సారించారాని శ్రామికులకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు కొల్లా శంకర్, ఏవిబి పురం జనసైనికులు ప్రసాద్ రావు, సింహాద్రి, రాజు, పేరంబరావు, లక్ష్మణరావు, శివ శంకర్, గోవింద్, దుర్యోధన ధనుంజయ్, అనంతరావు, కృషి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జనంపల్లి అరుష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, అక్టోబర్ 18 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనుమడు జనంపల్లి అరుష్ రెడ్డి ఎన్నారై కి జన్మదిన వేడుకలు కూకట్ పల్లి పత్రిక మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పత్రిక విలేకరులకు సమక్షంలో వేడుకలు చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాం అని అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్రరావు, కమిటీ సభ్యులు పత్రిక సోదరులకు శాలువలతో సన్మానం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం జే పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి పత్రిక సోదరులు ఎంతో ముఖ్యమని, నదిపై వంతెన ఎంత ముఖ్యమో ప్రజలకు ప్రభుత్వానికి విలేకరులు అంత ముఖ్యం. అలాంటి ఉన్నతమైన వారి సమక్షంలో మా మనవడి జన్మదిన వేడుకలు జరుపుకున్నందుకు ఎంతో అదృష్టంగా భావిస్తూ మాకు ఎంతో సంతోషం ఉందని తెలిపారు. పత్రిక సోదరులు ఆరుశు నిండు 100 సంవత్సరాలు జన్మదిన వేడుకలు జరుపుకుంటూ విద్య బుద్ధి, అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉన్నత స్థాయిలో చేరుకోవాలని ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శి, కమిటీ సభ్యులు జి ప్రసాద్, జి నర్సింగరావు, లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, శ్రీధర్, టైగర్ పురుషోత్తం, గణేష్, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, సునీల్ పటేల్, కిషోర్, నాని, తదితరులు పాల్గొని బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రామకృష్ణాపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**కొత్తకోట, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామంలో ఆదివారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8 వరోజు దుర్గాదేవి అవతారంలో గ్రామ భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా బతుకమ్మ పండుగ చివరి రోజు సద్దుల బతుకమ్మ కార్యక్రమం గ్రామ మహిళలు అందరూ కలిసికట్టుగా బతుకమ్మ అడుతూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ పటేల్ వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ఎంతో అవసరం



**శృంగేరి శంకరమఠ ఆలయ ధర్మాధికారి శ్రీ సోమయాజుల శ్రీనివాసరావు**




## శంషాబాద్ శృంగేరి శంకరమఠంలో అలరించిన భరతనాట్య ప్రదర్శన

## సత్య నాట్య అకాడమీ కళాకారులు ప్రదర్శించిన భరతనాట్యం

**శంషాబాద్, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

శంషాబాద్ లోని శృంగేరి శంకరమఠంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ బండ్లగూడ జాగీరు చెందిన సత్య నాట్య అకాడమీ కళాకారులు ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శృంగేరి శంకరమఠ ఆలయ ధర్మాధికారి శ్రీ సోమయాజుల శ్రీనివాసరావు మాట్లాడుతూ...అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం గోపూజ, గురువందనం, కుంకుమ పూజ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చింతన, భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. సత్య నాట్య అకాడమీ కళాకారులు తమ హావభావాలు, లయబద్ధమైన నృత్య విన్యాసాలు, అభినయంతో ప్రదర్శించిన భరతనాట్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. భారతీయ శాస్త్రీయ నృత్య కళల గొప్పతనాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ ప్రదర్శనకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. కళాకారుల అద్భుతమైన ప్రదర్శనను అభినందించడంతో పాటు, భారతదేశ సాంప్రదాయ కళారూపాలను పరిరక్షించి, ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా యువతరంలో శాస్త్రీయ నృత్య, సంగీతాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను ఆలయ ధర్మాధికారి శ్రీ సోమయాజుల శ్రీనివాసరావు నొక్కి చెప్పారు. శంషాబాద్ లోని శృంగేరి శంకర మఠంలో జరిగే ఉత్సవాలు, సాంప్రదాయ పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా భక్తి వాతావరణాన్ని అందిస్తూనే ఉన్నాయి.

# అంగరంగవైభవంగాముగిసిన బతుకమ్మ సంబరాలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్18 (ప్రభాత ఉదయం):**



సద్దుల బతుకమ్మ పండగను జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా ముగిశాయి. పండుగ సందర్భంగా జిల్లాకేంద్రంతో పాటు ఆయా డివిజన్లలో, గ్రామాలలో, మండల కేంద్రాలలో వివిధ పార్టీల నాయకులు, కార్పోరేటర్లు, అధికారుల ఆధ్వర్యంలో పండుగకు ఏర్పాట్లు పుర్తిచేసారు. సాయంత్రం ప్రారంభమయ్యే ఊరువాడ తేడా లేకుండా మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మసంబరాలను ఆనందోత్సా హాల మధ్య నిర్వ హించారు. గునుగు, తంగేడు, బంతి, చామంతితీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, గౌరమ్మను ప్రతిష్ఠించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేట్టి లా మహిళలు, చిన్నారులు నూతన వస్త్రా లు ధరించిబతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. చివరి రోజు సద్దుల బతుకమ్మనుపురస్కరించుకుని ప్రత్యేకంగా తయారు చేసిన సద్దులను నైవేద్యం గా సమర్పిం చిబతుకమ్మను సాగనంపారు. యువత డీజే పాటలకు ఉత్సా హంగా స్టెప్పు స్టె లు వేస్తూ సందడిచేయడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పురాణ గాథలు.. కుటుంబాల అనుబంధాలు, బతుకు బాధలను పాటలుగా పాడుతూ ఆడపడుచులు ఆటపాటలతో జరుపుకునే పెద్ద బతుకమ్మ పూల జాతరజిల్లాలో ప్రతి వాడ, ప్రతి ఇల్లు తీరొక్క పూలతో నిండిపోయింది. సద్దుల బతుకమ్మతో కన్నుల పండుగ వేడుకలకు ఇందుకోసం కరీంనగర్ కార్పొరేషన్ నగరపంచాయతి, గ్రామాల్లో పంచాయతీ పలకవర్గాలు బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వారం రోజుల పాటు బతుకమ్మలతో మహిళలు ఆనందోత్సాహాల మధ్య గడిపి బతుకు నీవమ్మా... బతుకమ్మ అంటూ భక్తి శ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఎంతో అట్టహాసంగా సాగిన సంబరాల్లో ఆదివారం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పెద్ద బతుకమ్మతో ఇక వెళ్లి రావమ్మ అంటూ సాగనంపారు. బతుకమ్మ అంటే మహిళలే కాదు ప్రకృతి కూడా పుకలరిస్తుంది. ఆడపడుచులు పుట్టింటికి వచ్చి సందడి చేసే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. బతుకమ్మ అంటే తీరొక్క రంగుల పూలతో పడుచుల్లో ఆనందాన్ని నింపుతాయి. బతుకమ్మను ఆదిశక్తిగా పల్లెపల్లెలో ఏ తారతమ్యాలు లేకుండా ఆడపడుచులు జరుపుకుంటూనే ఉంటారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్ద బతుకమ్మను మహిళలు జరుపుకుంటే.. మగవారంతా తంగేడు, గునుగు పూలను సేకరించి తీసుకొస్తారు. ఇంటిల్లి పాది ఎంతో ఉత్సాహంగా బతుకమ్మను పేరుస్తారు. పెద్ద బతుకమ్మ పేర్చి కొత్త బట్టలు ధరించి గౌరి దేవిని కీర్తిస్తూ ప్రధాన కూడలి వద్ద ఆడ పడుచులు బతుకమ్మ ఆట పాట ఆడుతారు. చీకటి పడుతున్న వేళ ఊరి శివారులోని వాగులు, చెరువుల వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళుతారు. పెద్ద బతుకమ్మకు వీడ్కోలు పలుకుతారు. రకరకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఆడపడుచులు వాయినాలు ఇచ్చుకుంటారు. బతుకమ్మ ఆటలు రాత్రి వరకు కొనసాగింది నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేసేందుకు 28 చోట్ల పాయింట్లు ఏర్పాటు చేయడంతో పాటు, పర్యవేక్షణకు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మానేరువాగు హనుమాన్ ఆలయం, గార్లకుంట, మార్క్‌ఫెడ్, చింతకుంట, వేదభవన్ మానేరు బ్రిడ్జి కింద, గౌతమినగర్ (వాటర్‌ట్యాంక్,డ్యాం వద్ద),గౌతమినగర్ (పీజీ కాలేజ్, డ్యాం), మానకొండూరు, రామచంద్రాపూర్‌కాలనీ (డ్యాం), శ్రీనగర్‌కాలనీ(డ్యాం), సప్తగిరికాలనీ(డ్యాం)మార్కండేయనగర్ (డ్యాం మట్టికట్ట స్టార్టింట్ పాయింట్),మార్కండేయనగర్ వ్యాన్ అడ్డా, కొత్తపల్లి, అలుగునూరు (వశిష్ట డిగ్రీ కళాశాల సమీపంలో), అలుగునూరు పాతవాడ, సదాశివపల్లి, పద్మనగర్ (డ్యాం బ్రిడ్జివద్ద), రేకుర్తి వెంకటమ్మ చెరువు, సీతారాంపూర్ సాయిబాబా గుడి పక్కన, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, వల్లంపహాడ్, గిద్దెపెరుమాండ్ల గుడి, దుర్శేడ్, గోపాల్‌పూర్, బొమ్మకల్ చెరువు, సీఎం పాయింట్, హౌసింగ్‌బోర్డుకాలనీ కేబుల్ బ్రిడ్జి వద్ద నిమజ్జన పాయింట్లు ఏర్పాటు చేశారు. బతుకమ్మలు సమీప జలాశయాలకు నిమజ్జనానికి తరలించి దీంతో జిల్లావ్యాప్తంగా సద్దులబతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ముగిశాయి.

# మెహదీపట్నం విద్యుత్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**రాజేంద్రనగర్,అక్టోబర్18(ప్రభాత ఉదయం)**



మెహదీపట్నంలోని విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజనల్ ఇంజనీర్ టి. శ్రీధర్,జూనియర్ అకౌంట్స్ అధికారులు మల్లేష్,శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కార్యాలయ మహిళా ఉద్యోగులు అంజన, స్వప్న,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పండుగ సంబరాలను జరుపుకున్నారు. సంప్రదాయ పండుగను కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలు కార్యాలయంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.



# అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే డి.కె. భరతసింహా రెడ్డి

**జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం):**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు మహా గౌరి అలంకారంలో దర్శనమిస్తున్న ఐదవ శక్తిపీఠం, అలంపూర్ శ్రీ జోగుళాంబ అమ్మవారిని మాజీ శాసనసభ్యులు డి.కె. భరతసింహా రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వాగతం పలికారు. అనంతరం వారు గణపతిని, శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ దర్శన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రదీప్ స్వామి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, నాయకులు తిమ్మా రెడ్డి, ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

**జోగుళాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం):**



జోగుళాంబ గద్వాల జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా అధికారులు పరిపాలనా సంబంధిత విధుల్లో నిమగ్నమై ఉండనున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ప్రజావాణి కోసం జిల్లా కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని సూచించారు.




# శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ

**గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(ప్రభాత ఉదయం)**

దసరా నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని రెండో వార్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ దేవాలయంలో నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు ప్రత్యేకంగా దర్శనమిచ్చారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు అభయమిస్తూ భక్తుల కష్టాలను కడతేర్చే చల్లని తల్లిగా దర్శనమివ్వడంతో స్థానిక భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి ఆలయానికి పోటెత్తిన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608